# ఈ వారం కథ

- నాదెళ్ళ అనూరాధ

పురుషుడి కుండే అవకాశాలతో పోల్చడానికి వీల్లేకపోయినా, స్త్రీ ఇప్పుడు అన్ని రంగాలలో ప్రవేశించి ప్రతిభను చూపుతోంది. అయితే, పురుషుడికి ప్రతిబంధకం కాని పెళ్ళి స్త్రీకి ఎందుకవుతున్నట్టు? ఈ 'మూడుముళ్ళు' స్త్రీకి విముక్తినిచ్చేదెప్పుడు?

# సరిపడని సూత్రాలు



శాఖ ప్లాట్‌ఫారమంతా హడా వుడిగా వుంది.

గోదావరి ఎక్స్‌ప్రెస్‌కి వున్న గ్లామర్ ఆ స్టేషన్లో అంతా ఇంతా కాదు. చిన్నప్పటి నుండి తను చూస్తూనే వుంది. ఎప్పటికప్పుడు అక్కడేదో అద్భుతం చూడ బోతున్నట్టు ఆత్రంగా, ఆశగా జనం చుట్టుముట్టి వుంటారు.

ముఖ్యంగా ఉత్సాహంతో ఉరుకులెత్తే యువతనీ, ఆ చైతన్యాన్నీ చూస్తే మనసు తెలియని ఆనందంతో ఉరకలు వేస్తుంది. విండో లోంచి బయటకి చూస్తున్నాను. బుక్ స్టాల్ దగ్గర నిలబడిన ఓ ఇరవైయేళ్ళ సల్వార్ కమీజు చేతిలోని పుస్తకాన్ని పరిశీలిస్తూనే మధ్య మధ్య ఎవరి కోసమో అన్నట్లు చూస్తోంది. ఏ వ్యాపకం లేక షికారుగా వచ్చిన కుర్రకారంతా ఎక్కడికక్కడ తెగ సందడి పోగేస్తున్నారు. ఎన్నెన్నో ముఖాలు. అన్నీ పరిచయమున్నట్లే అన్పిస్తూ వుంటాయి. విశాఖతో నా అనుబంధం ఎన్నేళ్ళది! ట్రాన్స్‌ఫర్ దృష్ట్యా నాలుగేళ్ళు దూరమైనా మళ్ళీ అవే పరిసరాలు, పాత జ్ఞాపకాల మధ్య మళ్ళీ రెండేళ్ళు ఇట్టే గడిచిపోయాయి. ఇంకో మజిలీ ఇక పైన...

సిగ్నల్ ఇచ్చినట్టుంది. రైలు కదిలింది. మళ్ళీ ఎప్పటికో ఈ విశాఖ గాలులు? ప్లాట్‌ఫారం మీద మిగిలిపోయిన వీడ్కోలు వదనాలు, గాలిలోకి లేచిన చేతులు. అప్పటిదాకా అక్కడక్కడే పరిమళించిన సంపెంగలు వేగం అందుకుంటున్న

రైలుతో పాటు కొంతదూరం ప్రయాణం చేసి వచ్చాయి. చేతిలో వీక్లీ తెరువబోయి ఒక్కసారి కంపార్ట్‌మెంటంతా చూశాను. మట్టూ హడావుడి పరుచుకుని వాళ్ళంతా. ఏ కదలికా లేని నిశ్చలన చిత్రంలా నేను! క్రొత్తగా పెళ్ళైన జంట కాబోలు ఆ కిటికీ వారగా. అతనేదో ఉత్సాహంగా చెబుతున్నాడు. ఆమె అతనివైపే ఆరాధనగా చూస్తూ మధ్య మధ్య క్రొత్తదనం వదలని సిగ్గుతో కళ్ళు వాల్చుకుంటోంది. ఆమె పొడవాటి నాసిక మీద మెరుస్తున్న చిరు చెమటని యథా లాపంగా తన వ్రేళ్ళ కొసలతో తాకబోయి అతను చటుక్కున సర్దుకుని కూర్చున్నాడు. అప్రయత్నంగా నా కంట పడిన దృశ్యం, చూపులు త్రిప్పుకుని చేతిలో వీక్లీ పేజీలు తిరగేస్తున్నాను. వివాహం అనేది ఇద్దర్నీ ఇంత సన్నిహితుల్నీ, ఆత్మీయుల్నీ చేస్తుందా? తన కెందుకీ వ్యవస్థమీద నమ్మకం కలగడం లేదు? నా ప్రమేయం లేకుం డానే నా మనసు ఎన్నేళ్ళ క్రితమో జరిగిన ఆ సంఘటన వైపు మళ్ళింది.

ఆ రోజు బ్యాంక్ ఇంటర్వ్యూకి వెళ్ళేందుకు తమహడావుడి పడుతూ తయారవుతోంది. అమ్మ తన గదిలోకి వచ్చింది.

"జయా! నాన్నగారేం చెబుతున్నారో




తెలుగు కళాసమితి న్యూజెర్సీ,
ఆంధ్రజ్యోతి సంయుక్త నిర్వహణలో జరిగిన పోటీలో
రూ. 100ల బహుమతి కి ఎంపికైన కార్టూను

విన్నావు కదా. ఇంకో నెల రోజులు కూడా లేదు పెళ్ళి ముహూర్తం. పెళ్ళి అవగానే ఎటూ అతనితో వెళ్ళిపోయేదానివే. ఇప్పుడీ ఉద్యోగం వచ్చినా దీని కోసం నువ్విక్కడ వుంటావా, ఏమన్నానా?" విసుగ్గా చూసింది తను. పెళ్ళి, పెళ్ళి! డిగ్రీ పరీక్షలై హాయిగా ఊపిరి కూడా పీల్చుకోలేదు. సరదాగా రాసిన బ్యాంక్ పరీక్ష ఇంటర్వ్యూ వరకూవచ్చింది. తన తొలి విజయం. భూమి మీద తన కాలునిలపడం లేదు. ఇంతలో ఈ పెళ్ళి ప్రపోజల్. అతను ఎయిర్‌ఫోర్స్‌లో చేస్తున్నాడు. తనను చూసి అంగీకారం తెలిపాడు. ఒక్కగానొక్క కూతుర్ని అంతంత దూరాలు పంపాలని ఓ ప్రక్క బెంగ వున్నా, మంచి హోదాలో వున్న అల్లుడు దొరకడంతో అమ్మా నాన్నా పొంగిపోయారు.

"అమ్మా! ప్లీజ్, నన్ను అర్థం చేసుకోండి. నా సంతోషం కోసం అయినా ఈ ఇంటర్వ్యూకి వెళ్ళనివ్వండి" చెప్పిందే చెప్పాల్సి రావడంతో నాలో అసహనం. పెళ్లి పట్ల ఇంకా ఓ అభిప్రాయం, అభిరుచి లేని తనకు అదొక తల నొప్పిగా అన్పించింది.

పెళ్ళి వారం రోజులుందనగా ఆ పెళ్ళి కొడుకు తండ్రి హార్ట్ ఎటాక్‌తో కాస్త అనారోగ్యం పాలవడం, వాళ్ళు దాన్ని అశుభంగా భావించి పెళ్ళి డ్రాప్ చేసుకోవడం, తను అపాయింట్‌మెంట్ ఆర్డరు అందుకుని జాబ్‌లో చేరిపోవడం చకచకా జరిగిపోయాయి. తనకు పెళ్ళి పట్ల విముఖత కలగడం, అమ్మానాన్నలు దిగులుతో... ఓహ్!

"కొంచెం సర్దుకుంటారా?" అన్న గొంతు విని తలెత్తి చూశాను.




''ఈమె ఎవరో బాగా తెలుసున్నముఖంలా వుందే'' అనుకుంటూ జరిగి కాస్త చోటిచ్చాను. ఆమె కూడా నా వైపు ఒకటికి రెండుసార్లు చూస్తున్నట్లనిపించి తల తిప్పి మరోసారి జ్ఞాపకం చేసుకుందుకు ప్రయత్నించాను. ఇన్నేళ్ళుగా ఈ ఊరితో జీవితం ముడిపడి వుండడంతో ఎన్ని ముఖాలని... స్పష్టాస్పష్టంగా... స్కూల్ డేస్ నుండీ గతం అంతా కదిలి కళ్ళ ముందుకొస్తూంది... ఆ... జ్ఞాపకం వచ్చింది. ఈ అమ్మాయి పద్మావతి కదూ. తమ ఇంటి సమీపంలో ఆ పాతబడిన పెంకుటిల్లు! ఆ ఇంటి ముందు నుండి వెళ్తున్నప్పుడల్లా ఇంటి వసారాలోని కుట్టుమిషన్ టకటకలు... అవును బాగా జ్ఞాపకం వచ్చింది. తన బ్లౌజులన్నీ ఈ అమ్మాయేగా కుట్టి తెచ్చేది. చాలా మారింది. వయసుతో పాటు కాస్త గంభీరంగా తయారైంది. అప్పటి నాజూకుతనం లేదు. నన్ను గుర్తుపట్టిందో లేదో!

''మీరు పద్మావతి కదూ'' నేనే పలకరించాను.

ఆమె ముఖంలో ఆనంద వీచిక అరక్షణం పాటు. తన ఉనికిని ఎవరో జ్ఞప్తిలో వుంచుకుని పలకరించడం ఆనందమే కదూ.

''నన్ను గుర్తుపట్టలేదేమో మీరు. దొండపర్తిలో వుండేవాళ్ళం మీ ఇంటి దగ్గరలోనే.

ఆ అమ్మాయి గుర్తు తెచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. నేను బాగా మారిపోయానా? ఏమో!

''మీరు జయశ్రీగారు కదూ. మేడ మీద వుండేవారు'' నా కళ్ళు చెమక్కుమనడం ఆమెకు కన్పించే వుండాలి.

''మీ అమ్మగారూ, నాన్నగారూ బావున్నారా? ఇప్పుడెక్కడుంటున్నావు నువ్వు?'' పూర్వపు చనువుతోనే అడిగాను.

''నాన్న పోయి చాలా కాలమైంది. అమ్మా, నేనూ ఆ ఇంట్లోనే వుంటున్నాం'' గొంతులో కొంచెం విషాదం ధ్వనించింది.

''మీ తమ్ముడుండేవాడు కదూ. చదువు పూర్తై ఏదైనా ఉద్యోగం చేస్తున్నాడా?''

''లేదండీ. వాడు ఇంకా సెటిలవలేదు. వాడి గురించే మా మామయ్యతో మాట్లాడాలని బయల్దేరాను''

''నువ్వు ఏం చేస్తున్నావ్?''

ఆమె నుండి వెంటనే సమాధానం ఏమీ రాలేదు. మౌనంగా వుండిపోయింది. అడక్కుండా వుండాల్సిందేమో ఈ ప్రశ్న.



ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధంలో నిర్వహించబడిన 'చాణక్య' ప్రశ్నావళిలో నాల్గవ బహుమతిగా ప్రెస్టేజ్ కుక్కర్‌ను, ఆంధ్రజ్యోతి విశాఖ న్యూస్ ఎడిటర్ శ్రీ నరసింహారావు నుంచి అందుకుంటున్న విజేత శ్రీ పి. శ్రీనివాసరావు (శ్రీకాకుళం) మధ్యలో ఆంధ్రజ్యోతి విశాఖ బ్రాంచ్ మేనేజర్ శ్రీ వేణుగోపాల్.

''మీరు విశాఖ ఎప్పుడొచ్చారు?'' నా గిల్టీ ఫీలింగ్‌ని పోగొడుతూ పద్మావతి సంభాషణ మార్చింది.

''రెండేళ్ళుగా ఇక్కడే వుంటున్నాను. ఇప్పుడు ట్రాన్స్‌ఫర్ మీద హైదరబాదు వెళ్తున్నాను''

''అవునా'' ఆశ్చర్యంగా చూసింది. రెండేళ్ళుగా ఎక్కడా తటస్థపడలేదు ఈ నగర జీవితంలో.

ఏదో ఆలోచిస్తున్నట్లుగా ఆమే అంది-

''మీరు ఆనాడు చెప్పినట్లు లోన్ తీసుకుని వుంటే బావుండేది''

ఆ సంఘటన నాకూ బాగా గుర్తుండిపోయింది. తను ఓ రోజు అంది - ''పద్మా! నువ్వు బ్యాంక్ లోన్ తీసుకుని ఓ నాలుగు మిషన్లు కొనుక్కుని నలుగురు మనుషుల్ని పెట్టుకుని చెయ్యొచ్చు కదా!''

పద్మావతి ఏం మాట్లాడలేదు. ఆమె ముఖం కాస్త కందినట్లైంది.

దాదాపు తన వయస్సే వుండవచ్చేమో. తనకంటే రెండు మూడేళ్ళు చిన్న పిల్లే కావచ్చు. ఆమె మనో భావం తన కర్థంకాక చూస్తుండిపోయింది.

''లేదండీ. నేను... నాకు పెళ్ళి చేసి పంపేస్తారు ఎటూ. అప్పటి దాకా ఊర్కే కాలక్షేపానికి నాకా మిషన్ చాలు.'' ఆ తర్వాత నన్ను అర్థం చేసుకోమన్నట్లు ఆగిపోయింది. తనకప్పుడన్పించింది యుక్త వయస్సు వచ్చిన ఆడపిల్ల మనసునీ విధంగానే మలుస్తూ వస్తోంది మన సమాజం. తను అంతకంటే ఇంకేం చెయ్యనక్కర్లేదని అమాయకంగా నమ్ముతోంది. ప్చ్!...

అమ్మమ్మల, అమ్మల నాటి రోజుల దాటి కాలం ముందుకు జరుగుతూ పోతూ వున్నా సమాజంలో కొన్ని అలవాట్లు, రీతీ రివాజులు ఎక్కడివక్కడే యథాతథంగా వున్నాయి. అమ్మమ్మ స్కూల్ చదువే ఎరగదు. అమ్మ ఎలిమెంటరీ స్కూల్ దాటి హైస్కూల్ వరకు వస్తూనే ఆగిపోవలసి వచ్చింది. తమ తరం లో చదువుకుందుకు ఎలాటి అవరోధాలు లేవు. స్థోమతును బట్టి చదువులు. ఆడపిల్ల అయినా మగపిల్లవాడైనా చదివించాల్సిందే. బతుకు తెరువులూ వెతుక్కోవలసిందే. కాని పెళ్ళి ఆడపిల్ల జీవితాన్ని ప్రభావితం చేస్తూనే వుంది. జీవితం సాఫీగా సాగాలంటే అది తాళి కట్టిన భర్త చేతిలోనే వుంది. ఆడపిల్ల పెళ్ళి ఈ చదువులతో, ఉద్యోగాలతో మరింత జటిలమై, మరిన్ని సమస్యల్ని ఎదుర్కోవలసి వస్తోందెందుకు? జీవితంలో వ్యక్తిగతంగా ఎంత రాణించినా పెళ్ళి, దాని పర్యవసానాలు ఆమె జీవితాన్ని నియంత్రిస్తున్నాయి.

పద్మావతిని ఎప్పుడో పదేళ్ళ క్రితం లోన్ తీసుకుని తన కాళ్ళ మీద తనను నిలబడమని ప్రోత్సహించినా కేవలం పెళ్ళి ప్రస్తావనతో ఆమె ముందడుగు వెయ్యక నిలబడిపోయింది. అదే జీవితానికి తుది మలుపు అన్నంత పిచ్చి భ్రమతో ఎన్నేళ్ళు వృథా పుచ్చింది! ఈ పాటికి తనని తాను పోషించుకోవడమే కాక ఇంకో పది మందికి ఆశ్రయం ఇవ్వగల్గేదే కదా. ఎంత పురోగమించాం అనుకున్నా ఆడపిల్ల జీవితానికి సమాజం నిర్ణయించిన సూత్రాలు ఏ మాత్రం మారలేదు.

కృత్రిమ విలువలకు పాకులాడే ఈనాటి సమాజంలో ఆడపిల్ల జీవితాన్ని నిర్దేశించి, తీర్చిదిద్దే విలువ నిజంగా పెళ్ళికి ఏ మాత్రం వుందని? ★

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి
భీమ సిమెంట్